**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేదీ : 6 ఏప్రిల్, 2017.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం : రాజధాని నిర్మాణానికి ల్యాండ్ పూలింగ్‌లో భూములిచ్చిన దళితులపట్ల వివక్ష చూపకుండా ఇతరులతో సమానంగా పరిహారం చెల్లించాలని కోరుతూ...**

రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి ల్యాండ్ పూలింగ్‌లో భూములిచ్చిన రైతులందరికీ సమానంగా ప్యాకేజి వర్తింపజేయడం ప్రభుత్వ బాధ్యత. కానీ సాక్షాత్తు ప్రభుత్వమే దళితులపట్ల చిన్నచూపు చూడడం న్యాయ సమ్మతం కాదు. ల్యాండ్ పూలింగ్ పద్దతిలో భూములిచ్చిన దళితులకు ఇతరులతో సమానంగా ఇళ్ళ స్థలాలు కేటాయించకుండా వారికి ఇతర ప్రాంతంలో స్థలాలు కేటాయించడం వారిపట్ల వివక్ష చూపటమే. ఒకవైపు రాజధానిలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏప్రిల్ 14న ప్రతిష్టిస్తూ అదే సమయంలో దళితులపట్ల వివక్షను పాటిస్తున్నారు. ఇది అంబేద్కర్ స్ఫూర్తికే విరుద్ధం. 2013 భూసేకరణ చట్టం ప్రకారం పట్టా భూములతో సమానంగా అస్సైన్డ్ భూములకు నష్టపరిహారంగానీ, ప్యాకేజీగానీ ఇవ్వాలి. దానికనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం జి.వో. ఎం.ఎస్.నెం.259 (తేది: 21.06.2016)ను కూడా విడుదల చేసింది. అయితే ఆచరణలో దళితుల స్వాధీనంలో వున్న అస్సైన్డ్ భూములకు, సొసైటీ భూములకు నష్టపరిహారం ఇచ్చే విషయంలో వివక్షత చూపుతున్నారు.

నివాస స్థలం మంజూరు చేయడంలో కూడా దళితులకు అందరితో సమానంగా కాకుండా వీరికి కేవలం 250 గజాలు మాత్రమే కేటాయిస్తూ వివక్ష చూపడం సరైనది కాదు. దళితుల స్వాధీనంలో వున్న అస్సైన్డ్, లంక భూములను కొందరు పెద్దలు కారు చౌకగా కొనుగోలు చేశారు. వాటిని రద్దుచేసి ఆ భూములు తిరిగి దళితులకు అప్పగించాలి. దళితుల సాగులో వున్న అస్సైన్డ్ భూములకు, సొసైటీ భూములకు పట్టా భూములతో సమానంగా నష్టపరిహారం ఇవ్వాలని, ఇతరులకు ఇళ్ళ ప్లాట్లు కేటాయించిన ప్రాంతంలోనే దళితులకు ఇళ్ళప్లాట్లు కేటాయించాలి. పై సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి